

హౌసింగ్‌కు దరఖాస్తు చేసుకోండి : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి నగరంలో ఇంత వరకు ఎటువంటి హౌసింగ్ స్కీమ్ లో లబ్ధిపొందని అర్హులైన లబ్ధిదారుల నుండి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 31 వ తేదీలోపు దగ్గరలో ఉన్న వార్డ్ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. లబ్ధిదారులు దగ్గరలో ఉన్న సంబంధిత వార్డు సచివాలయం లో అమెనిటి సెక్రెటరిని కలసి, లబ్ధిదారుల భార్య, భర్త ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, కులం సర్టిఫికెట్, 3 లక్షల లోపు ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, తదితర పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

విద్యా కేంద్రమైన తిరుపతిలో... డిగ్రీ మిథ్యే..!

- ప్రభుత్వ కళాశాలలు లేనేలేవు
- ఎయిడెడ్, ప్రైవేట్‌వే దిక్కు
- దశాబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యం

ప్రజాశక్తి - తిరుపతి

రాయలసీమలోనే అతి పెద్ద విద్యాకేంద్రం. ముఖ్యమంత్రులు, మంత్రులు, మేధావులు, ప్రొఫెసర్లు, లాయర్లు ఇలా అనేక మంది విద్యావేత్తలు ఇక్కడి నుంచే అత్యున్నత స్థానాలకు వెళ్లారు. వారూ తిరుపతిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉండాలని కోరుకున్న వాళ్లే. ప్రభుత్వానికి విన్నవించిన వాళ్లే. తీరా ఉన్నత స్థానాల్లోకి వెళ్ళాక ఆ ఊసెత్తడమే మరచిపోయారు. దీంతో దశాబ్దాల తరబడి 'డిగ్రీ విద్య మిథ్య'గానే మారుతోంది. ప్రభుత్వాలు, పాలకులు మారినా మేధావి, ప్రజా, విద్యార్థి సంఘాలు గొల్లుమంటున్నా, చట్టసభల్లోని ప్రజా ప్రతినిధులు పాలకుల తీరును ప్రశ్నిస్తున్నా...పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థులు డిగ్రీ కళాశాల కోసం నిరీక్షిస్తూనే ఉండాల్సిన దుస్థితి. ఇదెక్కడో కాదు... ప్రముఖ విద్యాకేంద్రంగా విరాజిల్లుతున్న తిరుపతిలోనే. నియోజకవర్గానికి ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్న గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వాలు, విద్యారంగంలో రాయలసీమకే తలమానికంగా నిలుస్తున్న తిరుపతి నగరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

టిటిడి ఎయిడెడ్ కాలేజీలే దిక్కు

తిరుపతి నగరంతో పాటు, చంద్రగిరి, శ్రీకాళహస్తి, పుత్తూరు, నగిరి, సత్యవేడు, చిత్తూరు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురం తదితర ప్రాంతాల నుంచి దాదాపు 16 వేల మంది పేద విద్యార్థులు తిరుపతి పరిసర ప్రాంతాల్లో డిగ్రీ చదువుకుంటున్నారు. తిరుపతిలో టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎయిడెడ్ కాలేజి శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల, ఎస్‌జిఎస్, పద్మావతి డిగ్రీ కళాశాల, పద్మావతి ఓరియంటల్ కాలేజ్, మ్యూజిక్ కాలేజీల్లో దాదాపు పదివేల మందికి పైగా విద్యార్థులు డిగ్రీలు చదువుతున్నారు. వీరంతా పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారే. కాస్తో కూస్తో ఆర్థిక స్తోమత ఉన్న మరో ఆరువేల మంది విద్యార్థులు ప్రైవేట్ విద్యా సంస్థలైన సీకాం, ఎమరాల్డ్స్, గేట్, ఎస్ డి హెచ్ ఆర్, గీతం, ఏటీఎన్స్ ,చదలవాడ, ఎంబియు, గాయత్రి, ఆర్‌సిరెడ్డి లాంటి సంస్థల్లో డిగ్రీ చదువుతున్నారు. అయితే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాత్రం లేకపోవడం దారుణమని విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు గొల్లు మంటున్నాయి. అయినప్పటికీ పాలకులు, ప్రభుత్వం, అధికారుల తీరులో మాత్రం మార్పు రాకపోవడం శోచనీయం.

ఎయిడెడ్‌లో 'మతం' బూచి

టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల్లో హాస్టళ్ల విద్యార్థులను మతం బూచి భయపెడుతోంది. టిటిడి సంస్థల్లో అన్య మతస్తులకు "నో ఎంట్రీ "అంటూ టిటిడి అధికారులు, పాలకులు అడ్డుపడుతున్నారు. వాస్తవానికి ఎయిడెడ్ కళాశాల నిబంధనల్లో మత ప్రమేయం లేకుండా విద్యార్థులందరికీ సమాన అవకాశాలు ఉన్నప్పటికీ టిటిడి మాత్రం దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తూనే ఉంది. టిటిడి విద్యాసంస్థల్లోని విద్యార్థులు ఎవరైనా పొరపాటున శిలువ లేదా ముస్లిం మతాలకు చెందిన ఏదేని వస్తువులు, పేపర్లు, చిహ్నాలు కలిగి వుంటే దాన్నో పెద్ద రాద్ధాంతంగా మారుస్తూ.. మతోన్మాదులు పెట్రేగిపోతున్నారు. ఇలా అన్యమతస్తులైన నిరుపేద విద్యార్థులకు ప్రతి ఏటా అడ్మిషన్లలో మతం చిక్కు వీడని ముడిగా మారుతోంది. లౌకిక, ప్రజాతంత్ర విద్యార్థి సంఘాల రంగప్రవేశంతో కొంతవరకు పేద విద్యార్థులకు ఊరట లభించినప్పటికీ..మూడునెలలు గడిచాక షరా మామూలుగానే మతం చిచ్చు రాజుకున్న అనేక ఘటనలు వెలుగులోకి వస్తూనే వున్నాయి. ఆఖరికి అధ్యాపకుల భర్తీలోనూ ప్రూవ్ ఆఫ్ రిజర్వేషన్లు పక్కన పెట్టి మరీ హిందువులకే పెద్దపీట వేస్తుండటం రివాజుగా మారుతుంది.

ఎడ్యుకేషనల్ హబ్లో పేదలకు డిగ్రీ దూరం : భగత్ రవి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి

ఎడ్యుకేషనల్ హబ్‌గా ఉన్న తిరుపతి నగరంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు 'డిగ్రీ' దూరం అవుతోంది. తిరుపతి నగరంలో ఉన్నవన్నీ టీటీడీ ఎయిడెడ్, ప్రైవేట్ విద్యా సంస్థలే. టీటీడీలో 70 శాతం నాన్ లోకల్ వారికే సీట్లు ఇస్తున్నారు. వేలాది రూపాయలు చెల్లించి ప్రైవేట్ లో చదువుకునే పరిస్థితుల్లో తిరుపతిలోని పేద విద్యార్థులకు లేకపోవడంతో డిగ్రీ విద్యకు దూరమవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి తిరుపతి నగరంలో డిగ్రీ జూనియర్ కళాశాల వెంటనే ఏర్పాటు చేయాలి. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం.

20, 21 తిరుమల, తిరుపతికి రాక

చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - రేణిగుంట

ఈనెల 20న తిరుమల, తిరుపతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రానున్నారని కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం నందు జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ డి.భూమినాధన్‌తో కలసి భద్రత ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి, తిరుమల పర్యటన సందర్భంగా ఎలాంటి చిన్న పొరపాట్లు కు తావులేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ఈ నెల 20 న గురువారం రాత్రి 9.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి రోడ్డు మార్గాన తిరుమల శ్రీపద్మావతి అతిథి గృహం చేరుకుంటారని తెలిపారు. శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించుకుని అనంతరం తిరిగి మధ్యాహ్నం 2 గంటలకు తిరుమల నుండి బయలుదేరి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుగుప్రయాణం కానున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రత్యేక డాక్టర్లు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ ఏర్పాట్లు చేయాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ఏఎస్పీ లు రవిమనోహర్చారి, బి.నాగభూషన్ రావ్, ఆర్డీవో శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, డిఎంహెచ్‌ఓ బాలాజీ నాయక్, , జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, ఎయిర్పోర్ట్ అధికారులు, తహశీల్దార్ సురేష్ బాబు పాల్గొన్నారు.

ఆశీర్వాదంపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

రైల్వే విభాగంలో పోలీసు అధికారిగా పనిచేస్తున్న ఆశీర్వాదం ఆగడాలకు అంతూ... పొంతు లేకుండా పోతుందని, ఆయనపై కఠిన చర్యలు తీసుకుని పాకాల మండలం కుక్కలపల్లి దళిత గ్రామంలో పేద దళితుల భూములను రక్షించాలని సిపిఎం, సిపిఐ, రిపబ్లికన్ పార్టీల నేతలు వి. నాగరాజు, కందారపు మురళి, పి. అంజయ్య, జి గోవిందయ్య తదితరులు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు విజ్ఞప్తి చేశారు. పాకాల మండలం కుక్కల పల్లి దళిత గ్రామంలో ఆశీర్వాదం తన కుటుంబ సభ్యులు, రౌడీలతో కలిసి పేద దళితుల భూముల్లో అక్రమంగా ప్రవేశిస్తున్నాడని, ప్రశ్నించిన వారిని బూతులు తిట్టడం, దౌర్జన్యం చేయడం, పోలీసులు ద్వారా భయభ్రాంతులకు గురి చేయడం చేస్తున్నారని, తక్షణం ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నేతలు విజ్ఞప్తి చేశారు. దశాబ్దాల కిందట పేద దళితులకు ఇచ్చిన డీకేటి భూములను ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి అక్రమంగా భూమిని ఆశీర్వాదం కొనుగోలు చేశారని ఆ భూములలోకి వెళ్లడానికి దారి ఇవ్వమని అడిగితే బలహీనులైన దళితులపై దౌర్జన్యానికి పూనుకుంటున్నారని, ఈ విషయమై పలుమార్లు పాకాల పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందన కరువైందని వారు జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. అక్రమంగా భూములు కొనుగోలు చేసి పేద దళితులపై దాడికి పాల్పడుతున్న ఆశీర్వాదం, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు కలెక్టర్ కు తెలిపారు. ఇప్పటికే తాము సమాచారాన్ని సేకరించామని పేద దళితులకు న్యాయం చేస్తామని, అక్రమంగా వ్యవహరిస్తున్న వారిని ఎంతటి వారైనా క్షమించేది లేదని కఠినంగా వ్యవహరిస్తామని నేతలకు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ హామీ ఇచ్చారు.

శెట్టిపల్లి భూముల సమస్యపై

శెట్టిపల్లి భూముల సమస్య ఓ కొలిక్కి వస్తోందని, ఏప్రిల్ 15వ తేదీ లోపు లబ్ధిదారులకు స్థలాలు చూపెడతామని, అన్ని అనుమతులు పొందిన తర్వాత అధికారిక పత్రాలు అందజేస్తామని కలెక్టర్ నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు జి గోవిందస్వామి శెట్టిపల్లి భూ పోరాట కమిటీ నాయకులు కష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాదారుఆశీర్వాదంపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వామపక్ష, దళితసంఘాల వినతి

డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో హింసపై నివేదిక ఇవ్వండి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రక్రియలో చట్ట ఉల్లంఘనలు, హింస జరిగినట్లు వచ్చిన ఫిర్యాదుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎట్టకేలకు స్పందించింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య కార్యదర్శి కె.ఆర్.బి.హెచ్.ఎన్. చక్రవర్తి (ఐఏఎస్), రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)కు లేఖ రాశారు. ఈ ఆరోపణలపై తక్షణ విచారణ చేపట్టి నివేదిక సమర్పించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి లోక్‌సభ సభ్యులు డా. మద్దిల గురుమూర్తి పంపిన ఫిర్యాదులో, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికల సందర్భంగా తీవ్రమైన చట్ట ఉల్లంఘనలు జరిగాయని, దళిత ప్రజాప్రతినిధుల హక్కులను అణచివేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులో ఎన్నికల ప్రక్రియలో బలవంతపు ఒత్తిడులు, అక్రమాలు చోటుచేసుకున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ డీజీపీకి లేఖ రాసింది. ఈ అంశంపై పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించి, మూడు రోజుల్లో నివేదిక సమర్పించాల్సిందిగా ఆదేశించింది.

'చలో విజయవాడకు' కాంట్రాక్టు కార్మికులు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఆప్కాస్ రద్దును వ్యతిరేకిస్తూ మినిమం టైమ్స్ వర్తింపజేయాలని కోరుతూ మంగళవారం తిరుపతి నుంచి చలో విజయవాడ కార్యక్రమానికి కాంట్రాక్టు కార్మికులు బయల్దేరారు. ఆప్కాస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి చిన్న బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆప్కాస్ రద్దు చేస్తానన్న అనాలోచిత నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని, జీవో నెంబర్ 2 సవరించి అందరికీ మినిమం టైమ్ స్కేలు వర్తింపజేయాలని కోరుతూ ఈనెల 19వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆప్కాస్ రద్దు చేయడం వల్ల ఒక లక్షా 25 వేల మందికి నష్టం జరుగుతుందని తెలియజేశారు. ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా నియామకాలు జరిపితే, పారిదర్శకత లోపించి, నిజమైన మెరిట్ ఉన్న అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ సరిగ్గా అమలు కాదన్నారు.ఈ కార్యక్రమంలో సుభాహన్, బాబు, నందు, నాయుడు, ధనుంజయ, గురు కుమార్, పెరు మాల్, వెంకటేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ శాస్త్రంలో వి.శ్రీలతకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి - క్యాంపస్



శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగపు పరిశోధక విద్యార్థినివి. శ్రీలతకు డాక్టరేట్ అందజేశారు. న్యాయ శాస్త్ర విభాగపు హెడ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మాధురీ పరదేశి పర్యవేక్షణలో 'ఏ స్టడీ ఆన్ ది డెత్ సెంటెన్స్ అండ్ ఇట్స్ ఎఫెక్టివ్నెస్ త్రు జ్యుడీషియల్ డిస్క్రిషన్' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు.

నిబంధనల అతిక్రమణపై కేసు నమోదు

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీ బేడి ఆంజనేయస్వామి ఆలయం ముందు అఖిలాండం మెట్ల వద్ద భారతీయ చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 118 మంది వరకు తిరుమల తిరుపతి దేవస్థానమునకు సంబంధించిన హోటల్ ముంతాజ్‌కు కేటాయించిన జీ.వో.ను రద్దు చేయాలని, పవిత్రత కాపాడాలని అంశాలపై ఆందోళనకు దిగిన విషయం విదితమే. బోడె రామచంద్ర తో పాటు 117 మందిపై కేసులు నమోదు చేశారు. శ్రీవారికి వినతిపత్రం ఇవ్వడానికి వచ్చినట్లు చెప్పి ఆందోళన చేయడానికి సిద్ధమైనట్టు పోలీసులు తెలిపారు. భక్తులకు ఇబ్బంది కల్గిస్తారని సమాచారంతో జాగ్రత్త చర్యగా వారిని అదుపులోకి తీసు కొని (ప్రివెంటివ్ అరెస్ట్) చేసి బెయిలు పై రిలీజ్ చేశామని వన్ టౌన్ పోలీసులు తెలిపారు.

శ్రీసిటీలో నేషనల్ డిఫెన్స్ కళాశాల అధికారుల బృందం

ప్రజాశక్తి- వరదయ్యపాలెం

భారతదేశ పారిశ్రామిక వద్ధి, మౌళిక సదుపాయాలు, ఆర్థికాభివద్ధిపై అధ్యయనంలో భాగంగా న్యూఢిల్లీలోని నేషనల్ డిఫెన్స్ కాలేజ్ (ఎన్ డి సి) కు చెందిన 17 మంది సభ్యుల ప్రతినిధి బృందం మంగళవారం శ్రీసిటీని సందర్శించింది. మేజర్ జనరల్ సి.పి.సంగ్రా, ఏ వి ఎస్ ఎం వై ఎస్ ఎం (రిటైర్డ్) నేతత్వంలో భారత సాయుధ దళాల ఉన్నతాధికారులు, విదేశీ ప్రతినిధులతో సహా విచ్చేసిన బృందానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ ఏకీకత వ్యాపారానుకూల వాతావరణం, ప్రపంచ పెట్టుబడులకు అనువైన గమ్యస్థానం, భారతదేశ తయారీ లాజిస్టిక్స్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలలో భాగస్వామ్యం గురించి ఆయన వారికి వివరించారు. పర్యటనలో భాగంగా శ్రీసిటీ పరిసరాలతో పాటు కోల్గేట్, పెప్సీ పరిశ్రమలను వారు సందర్శించారు.వికసిత్ భారత్ లక్ష్యంగా శ్రీసిటీలో కొనసాగుతున్న అభివద్ధి పనులను శ్లాఘిస్తూ, ఇక్కడ క్రమశిక్షణ అద్భుతమంటూ టీమ్ లీడర్ ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ పర్యటన కోఆర్డినేటర్లుగా ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివద్ధి సంస్థ (ఏ పి హెచ్ ఆర్ డి ఐ) డైరెక్టర్ జి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

శతపథికి శ్రీభాష్యం రాష్ట్రీయ అవార్డు ప్రదానం

ప్రజాశక్తి - క్యాంపస్

జాతీయ సంస్కత విశ్వవిద్యాలయం, తిరుపతికి మాజీ ఉపకులపతిగా సేవలందించిన ప్రముఖ సంస్కత పండితులు ప్రొఫెసర్ హరే కష్ణ శతపథికి శ్రీభాష్యం పార్థసారథి రాష్ట్రీయ అవార్డు ప్రదానం చేశారు. సంస్కత సాహిత్యం, భారతీయ సంస్కృతి, అకడమిక్ పరిపాలనలో విశేష సేవలు అందించినందుకు ఆయన ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. ప్రస్తుతం భువనేశ్వర్‌లోని ఐఐటిలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కళింగా ఇన్‌స్టిట్యూట్‌కు సోషల్ సైన్సెస్‌కు సలహాదారుగా ఉన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ సంస్కృత సలహా మండలి ఛైర్మన్‌గానూ సేవలందిస్తున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ సంస్కత అకాడమీ, సర్వ వైదిక సంస్థన్ సంయుక్త నిర్వహణలో ఈ అవార్డు ప్రదానం చేవారు.

బాలిరెడ్డిపాళెం పిహెచ్‌సిలో ఉచిత కేన్సర్ స్క్రీనింగ్

ప్రజాశక్తి - తిరుపతి

స్విమ్స్ ఆధ్వర్యంలో బాలిరెడ్డిపాళెం పిహెచ్‌సిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్‌ను వైద్యాధికారి డాక్టర్ బి.రంగదీప్తి ప్రారంభించారు. కొండాపురంలో మహిళలకు మామోగ్రామ్, పాప్‌స్మియర్ పరీక్షలు నిర్వహించారు. పింక్ బస్సుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా మంగళవారం కొండాపురం గ్రామ సచివాలయంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. బాలిరెడ్డిపాళెం పిహెచ్ సిలో మార్చి 20న జెకె.పాళెం, కొండూరు, మార్చి 21న కల్లూరు, నెల్లిపూడి, మార్చి 24న వాకాడు–1, వాకాడు–2లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు.అలాగే చిల్లకూరులోనూ ప రీక్షలు జరిగాయి. చిల్లకూరు వైద్యాధికారి డాక్టర్ షాలోమ్ అరాఫత్, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్యభాను పాల్గొన్నారు.

మోహన్ సాయికి సాయమందించాలని వినతి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

అమెరికాలోని మెమ్ఫిస్ కాల్పుల ఘటనలో తీవ్ర గాయాలకు గురైన ఏర్పేడు మండలం గోవిందవరం గ్రామానికి చెందిన మోహన్ సాయికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన సాయాన్ని అందివ్వాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. బొజ్జల మంగళవారం లోకేష్ ను కలిసి మోహన్ సాయి పరిస్థితిపై నివేదిక ఇచ్చారు. ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండేలా ప్రభుత్వం నుంచి అధికారిక హామీ కావాలని కోరారు. స్పందించిన మంత్రి తప్పకుండా మోహన్ సాయిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేవు

- స్వచ్ఛ సర్వేక్షన్ మెరుగైన ర్యాంకు సాధిస్తాం
- శెట్టిపల్లిని 51వ డివిజన్ చేస్తాం
- అర్హులకు టిడిఆర్ బాండ్లు జారీ చేస్తాం
- కమిషనర్ మౌర్య 'ప్రజాశక్తి'తో చిట్ చాట్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఈ వేసవిలో తిరుపతికి తాగునీటి ఇబ్బందులు లేకుండా నీటిని సరఫరా చేస్తున్నామని, గత ఏడాది కురిసిన వర్షాల వల్ల కళ్యాణీ డ్యామ్ తో పాటు కైలాసగిరి రిజర్వాయర్‌లో నీటి నిల్వలు ఉన్నాయని, వాటి ద్వారా ప్రజలకు సకాలంలో తాగునీరు అందిస్తామని కమిషనర్ మౌర్య తెలిపారు. మంగళవారం విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె సమాధానం ఇస్తూ కళ్యాణి డ్యాంలో రోజు మార్చి రోజు తాగునీరు సరఫరా చేసేందుకు నీటి వనరులు ఉన్నాయన్నారు. 350 ఎంసిఎఫ్‌టి ల నీళ్లు ఉన్నాయన్నారు. రామాపురం రిజర్వాయర్లో తెలుగు గంగ కెనాల్ నీటి ప్రవాహం జరుగుతుందని ఇప్పటివరకు ఆరు నెలలు సరిపడేలా నీరు ఉందన్నారు. మరో రెండు మూడు నెలల తరువాత తెలుగు గంగ కెనాల్ చెన్నైకి తాగునీరు సరఫరా జరుగుతుందని, తాము కూడా నీటిని పంపింగ్ చేసుకుంటామన్నారు. రోజు మార్చి రోజు తాగునీరు సరఫరా చేసిన ఏడాది పాటు నీటి బెంగ లేదన్నారు. కొన్ని డివిజన్లలో తెలుగంగ, కళ్యాణి పైప్‌లైన్ లేని చోట నీళ్ల ట్యాంకర్లతో సరఫరా జరుగుతుందన్నారు. నగరంలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. తాను తీసుకుంటున్న చర్యల వల్ల మెరుగైన ఫలితాలు వస్తున్నాయని, మరింత మెరుగు కోసం కషి చేస్తున్నామని పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ బృందం తిరుపతికి విచ్చేసిందని నగరంలో వాటర్ ప్లస్ పై సర్వే జరుగుతుందన్నారు. ఈసారి స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ర్యాంకు కోసం చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వెల్లడించారు. తిరుపతి ఎంఆర్ పల్లి వద్ద త్రిబుల్ ఆర్ సెంటర్ ను ఏర్పాటు చేశామని అక్కడ పాత వస్తువులను రీసైక్లింగ్ చేసి కొత్తవిగా తయారు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరోచోట కూడా ఈ త్రిబుల్ ఆర్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తిరుపతి శ్రీనివాస సమీపంలో మున్సిపల్ కార్పొరేషన్ స్థలంలో ఫుడ్ సెంటర్ ను ఏర్పాటు చేసి యాత్రికులకు సరసమైన ధరలకు ఆహార పదార్థాలు అందించేలా చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అమత్ పథకంలోనైనా లేదంటే 15వ ఆర్థిక సంఘం నిధుల్లోనైనా ఈ పనులు చేయడానికి కషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. అలాగే మురుగు కాలువలో పూడికతీత పనులు తీయడం జరుగుతుందన్నారు. తిరుపతి కార్పొరేషన్‌లో విలీనమైన శెట్టిపల్లి పారిశుద్ధ్యని మెరుగుపరిచేందుకు సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీచేశామన్నారు. శెట్టిపల్లిని 51వ డివిజన్లో చేయడానికి ప్రతిపాదనలు తయారవుతున్నాయని వెల్లడించారు. టిడిఆర్ బాండ్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందని, త్వరలో మిగిలిన వారికి కూడా అర్హులైన వారిని గుర్తించి టిడిఆర్ బాండ్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు.

పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక వాహనాలు

నగరంలో సేకరించిన చెత్త నిర్వహణ కోసం తూకివాకం వద్ద ఏర్పాటు చేసిన అన్ని ప్లాంట్లు వందశాతం పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో సేకరించిన తడి, పొడి చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలు, మురుగునీటి నిర్వహణ కోసం తూకివాకం వద్ద చెత్త నిర్వహణ కేంద్రం ను మంగళవారం కమిషనర్ తనిఖీ చేసారు. నగరంలో పారిశుద్ధ్యం మరింత మెరుగ్గా చెప్పట్టేందుకు 1.98 కోట్లతో రెండు స్వీపింగ్ యంత్రాలు కొనుగోలు చేశామని, ఏజి అండ్ పి సంస్థ వారు మూడు గ్యాస్ ఆధారిత ఆటోలను విరాళంగా ఇచ్చారని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి. ఈ. రమణ ఉన్నారు.

తిరుపతిలో 'లూలు' మాల్స్..!

వెయ్యి మందికి పైగా ఉపాధి.. ప్రభుత్వ స్థలం 30 ఎకరాలు కేటాయింపు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి సిటీలో లూలు మాల్స్ రాబోతుంది.. 30 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసే ఈ మాల్స్‌లో వెయ్యి మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించనుంది. తిరుపతి శివారులో ప్రభుత్వ భూమిని కేటాయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు ఇప్పటికే జారీ చేశారు..

తిరుపతి నగరంలో ఇప్పటికే డి మార్ట్, రిలయన్స్ మార్ట్లు ఉన్నాయి. తాజాగా కూటమి ప్రభుత్వం విశాఖపట్నం, తిరుపతి, అమరావతిలో లూలు మాల్స్ ఏర్పాటు చేయాలని ఏపీ క్యాబినెట్ నిర్ణయించింది.. మొదట విశాఖపట్నం రెండో దశలో తిరుపతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.. తిరుపతి శివారు ప్రాంతం అయిన పేరూరు దగ్గర లూలు మాల్స్ ఏర్పాటు చేయబోతున్నారు.. షాపింగ్ మాల్స్, ఐమాక్స్ థియేటర్లు తదితర అధునాతన సౌకర్యాలతో లూలు మాల్స్ ఏర్పాటు చేయబోతున్నాయి.. వెయ్యి మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా లూలు మాల్స్ ఉపాధి అవకాశాలు కల్పించునున్నాయి. రిలయన్స్ మార్ట్, డీ మార్ట్ కన్నా రేట్లు తక్కువ నాణ్యత కలిగిన ఎలక్ట్రానిక్ వస్తువులు, నిత్యవసర సరుకులు, బట్టలు తదితర సౌకర్యాలతో తక్కువ ధరలకు ప్రజలకు అందుబాటులో ఉండేలా లూలు మార్క్ ఉంటుందని అధికారులు చెబుతున్నారు.. 30 సంవత్సరాల అగ్రిమెంట్ తో ప్రభుత్వానికి లూలు సంస్థలకు మధ్య ఒప్పందం జరిగినట్లు తెలుస్తోంది.. విశాలమైన కారు పార్కింగ్, బహుళ అంతస్తుల మేడలతో లూలు మాల్స్ ఉండబోతుంది.. వచ్చే మార్చి నాటికి పనులు ప్రారంభించుకోనున్నారు.. 2015లో అప్పటి టిడిపి ప్రభుత్వానికి లూలు మాల్స్ ఒప్పందం కుదిరింది.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం రావడంతో విశాఖపట్నంలో లూలు మాల్స్ ఇచ్చిన భూములు కూడా ఆ ప్రభుత్వం తీసేసుకుంది. ఇప్పుడు మళ్లీ విశాఖపట్నం, తిరుపతి,అమరావతిలో లూలు మాల్స్ ఏర్పాటు కానున్నాయి. ఇప్పటికే హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలో లూలు మాల్స్ బ్రాంచ్ లు ఎన్నో ఉన్నాయి.

'తడి - పొడి' చెత్త కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని తడి చెత్త పొడి చెత్త సేకరణ కేంద్రాలను సూళ్లూరుపేట డిఎల్‌పిఓ రవీంద్ర బాబు మంగళవారం పరిశీలించారు. అందులో భాగంగా తాల్వాయపాడు గ్రామపంచాయతీలో ఇంటింటికి వెళ్లి తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి గ్రీన్ అంబాసిడర్‌కి ఇవ్వాలని, ఐవిఆర్‌ఎస్ కాల్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీహరి, ఆర్‌బికె నిర్వాహకురాలు విజయ ప్రదీపిక, మహిళా పోలీస్ ప్రవళ్లిక, గ్రామ ప్రజలు, చెత్త సేకరించు బంధువారు పాల్గొన్నారు.

బాలికల స్వీయరక్షణకు కరాటే శిక్షణ

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ : బుచ్చినాయుడు కండ్రిగ కస్తూరిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికల స్వీయరక్షణలో భాగంగా మార్షల్ ఆర్ట్స్ శిక్షణలో కరాటే మాస్టర్ కన్నయ్య ద్వారా శిక్షణ జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్ తెలిపారు. బాలికల్లో ఆత్మరక్షణ, ఆత్మ విశ్వాసం నింపడం కోసం పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ పథకంలో భాగంగా మార్షల్ ఆర్ట్స్ శిక్షణతో శారీరక ధృఢత్వం, ఆత్మ విశ్వాసంతో పాటు బాలికలకు భద్రత, ధైర్యవంతులుగా తయారు చేయడానికి ఆకతాయిల నుండి స్వీయరక్షణ పొందడానికి కరాటే శిక్షణ ఇస్తున్నామని ఆయన తెలిపారు.

దళితులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

గుజిబి సంఘం జిల్లా కార్యదర్శి అల్లాబక్షు డిమాండ్

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: కనమనంబేడు రెవెన్యూ పరిధి లో తహశీల్దార్ కార్యాలయం ముందు ఏడు రోజులుగా దళితులు నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ సందర్భంగా గుజిబి సంఘం జిల్లా కార్యదర్శి అల్లాబక్షు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు పేదలకు ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని, అనంతరం మరిచారని అన్నారు. నిరాహార దీక్షకు ఆయన మద్దతు తెలిపారు. ఇంటి స్థలాల కోసం ఏడు రోజులుగా పోరాటం చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్, కాంగ్రెస్ యూనియన్ల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుజిబి సంఘం తిరుపతి జిల్లా నగర అధ్యక్షులు రాము, నగర సహాయ కార్యదర్శి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షకు ఏఐవైఎఫ్ మద్దతు

గత ఏడు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న దళితులకు అఖిల భారత యువజన సమాఖ్య తరపున జిల్లా నాయకులు సత్యవేడు నియోజకవర్గ అధ్యక్షులు మురళి, కార్యదర్శి నాగార్జున మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరయ్యేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు.

ఆర్టీసీ డిపో మేనేజర్ వైఖరి మారాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, డిపో మేనేజర్ కార్మికులను, అసోసియేషన్ నాయకులను దురుసుగా మాట్లాడే వైఖరిని మానుకోవాలని ఆర్టీసీ డిపో ప్రెసిడెంట్ ప్రవీణ్ డిమాండ్ చేశారు. మంగళవారం గూడూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదుట నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ కార్మికులను వేధిస్తున్న డిపో మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. డ్యూటీ చార్టులను సక్రమంగా వేయాలన్నారు. డిపోలో రద్దయిన సర్వీసులను వెంటనే ప్రారంభించాలన్నారు. కార్మికులకు విశ్రాంతి గదులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో చైర్మన్ బాషా, సెక్రటరీ శ్రీనివాసులు, గ్యారేజ్ సెక్రటరీ ప్రవీణ్, రీజనల్ ప్రెసిడెంట్ వెంకయ్య, ట్రెజరర్ గౌస్, రమేష్, సుధాకర్, శేఖర్, సందాని, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించండి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నటువంటి విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత, సంస్థ ద్వారా ప్రతినెల వేతనాలు అమలు చేయాలని పుత్తూరు విద్యుత్ శాఖ అధికారి డిఈ కార్యాలయం వద్ద మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా సమితిసభ్యులు మహేష్, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ జిల్లా అధ్యక్షులు రమేష్‌లు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని విద్యుత్ మీటర్ రీడర్స్ విద్యుత్ సంస్థలో పనిచేస్తూ, 10 సంవత్సరాలకుపైగా పనిచేస్తున్నారని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. స్మార్ట్ మీటర్లు వస్తున్న తరుణంలో వారి ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందని, రోడ్డున పడకుండా ప్రభుత్వమే ఉపాధి కల్పించాలని కోరారు. వారికి విద్యుత్ సంస్థ ద్వారా ప్రతినెల వేతనం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబు, మోహన్, ఆనంద్, శివ, సుబ్రహ్మణ్యం, సల్మాన్, వెంకటేష్, గోవిందరాజులు పాల్గొన్నారు.

హత్యా నేరంపై వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - పుత్తూరు: పుత్తూరు రూరల్ మండలం, చిన్నరాజు కుప్పంలో ఈనెల 9వ తేదీ జరిగిన హత్యా నేరంలో ముద్దాయిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సి.ఐ. సురేంద్ర నాయుడు తెలిపిన వివరాల మేరకు పుత్తూరు మండలంలోని చిన్న రాజు కుప్పంలో వరసకు చిన్నాన్న అయిన వెంకటేశులు, తన అన్న కుమారుడు మణికంఠను రోకలి బండతో కొట్టి చంపేశాడు. డీఎస్పీ రవి కుమార్ ఆదేశాల మేరకు వెంకటేశులును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

పేదలకు భూమిని పంచండి

ప్రజాశక్తి - బాలాయపల్లి: బాలాయపల్లి మండలం తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం దళితులు, బీసీలు, ఎస్టీలు ధర్నా నిర్వహించారు. గ్రామ పరిసరాల సర్వే నెంబరు 53,54లో భూములు ఖాళీగా ఉన్నాయని, పేదలు వాటిని సాగు చేసుకునేందుకు పోగా ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకటగిరి నియోజకవర్గ సిపిఎం పార్టీ కన్వీనర్ వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ భూమిలేని పేదలకు ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీలకు జాయింట్ సర్వే నిర్వహించి భూములను పంచాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు జీవన భృతి కల్పించాలని కోరారు.

రైతు గట్టెక్కేనా..? కష్టం తీరేనా..?

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: ఈ ఏడాది మామిడి చెట్లలో పూత విరబూసింది. దీంతో రైతుల్లో ఆశలు, చిగురిస్తున్నాయి. గత పదేళ్లుగా రైతులు ఎంతో కష్టపడినా పూత పూసి కాయ వచ్చే దశలో ఏదో ఒక కారణంగా విపరీతమైన గాలులతో పూత రాలిపోయి తీవ్ర నష్టం వచ్చేది. ఈ సారి అలాంటి పరిస్థితి కొంత తగ్గి పూత అధికంగా నిలవడంతో మామిడి రైతుల్లో ఆశలు రెట్టింపై పంటకోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో సుమారు 2,800 ఎకరాల్లో మామిడిని రైతులు సాగు చేస్తున్నారు. గాజు లపెళ్లూరు, కుక్కంచారం. బిఎస్ కండ్రిగ, అడిగల కండ్రిగ, కొత్తపాళం, పివి కండ్రిగల, పల్లమాల, పార్లపల్లి కాటూరు, టీవీ కండ్రిగ తదితర గ్రామాలలో మామిడి సాగు అధికంగా వుంది. తోతాపురి, బంగినిపల్లి, అంటుమామిడి, రసాలు, నీలం మాల్‌గూబ, చందుర తదితర రకాల మామిడి పళ్లను సమీపంలోని బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని గాజులు పెళ్లూరు గ్రామంలో ఉన్నటువంటి జ్యూస్ ఫ్యాక్టరీకి తరలిస్తుంటారు. అయితే ఫ్యాక్టరీ వారు బంగినపల్లి, అంటు మామిడి కాయలను మాత్రమే కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. మిగిలిన రకాల మామిడి పళ్లను రహదారి పక్కనే కూర్చొని ఏదో ఒక రేటుకు అమ్ముకోవాల్సి వస్తోంది. గత ఏడాది మామిడి పూత అధికంగా పూసి, కాపుకొచ్చే సమయానికి వర్షాల కారణంగా రైతులు పూర్తిగా దెబ్బతిన్నారు. ఈసారి పూత దశ కొద్దిగా ఉన్నా, కాయ రూపంలో రైతు ఈసారైనా అప్పుల బాధనుండి బయటపడొచ్చని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రభుత్వం మామిడికి తగిన గిట్టుబాబు ధర కల్పించి అదుకోవాలి. మామిడి తోటలో కోడి పిల్లలను కూడా పెంచుతున్నారు. గత పదేళ్లుగా మామిడి తోటలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నా గిట్టుబాటు ధర కూడా రావడంలేదు కాబట్టి మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. వ్యవసాయాధికారులు సూచనలకే పరిమితమౌతున్నారు కానీ, నష్ట పరిహారం గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ దఫా ఉద్యాన శాఖ అధికారి యామిని మామిడి రైతులకు కొన్ని సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆమె ఇచ్చిన సలహాలు ప్రకారమే మామిడి తోటను సాగు చేస్తున్నామని, ఈసారి రైతుకు నష్టం వస్తే ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.

- రవికుమార్ నాయుడు, రైతు

గత ఏడాది వర్షాలకు తీవ్ర నష్టం

గత ఏడాది వర్షాలకు మామిడి పూత దశలో తీవ్ర నష్టం వచ్చింది. వాటికి తగిన పరిహారం కూడా చెల్లించ లేదు. ఈ సారి పరిస్థితి ఇలాలేదు. పూత బాగా వుంది. పూత నిలిచేందుకు అన్ని రకాల క్రిమిసంహారక మందులను పిచికారి చేయడం ప్రతి మావిడి కాయకు కవర్లు కట్టడం ఎన్నో రకాలుగా పంటను కాపాడుతున్నారు.

- మించల మోహన్, రైతు

వాడిపోయిన పూత, రాలిపోయిన పిందెలు

వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణాపై అవగాహన

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న సీఐ సురేందర్ నాయుడు, రూప్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణాలు నేరాలని పుత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం పుత్తూరు పోలీస్ స్టేషన్‌లో రూప్స్ స్వచ్ఛంద సంస్థ రమేష్, ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో వెట్టి చాకిరి నిర్మూలనపై గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్షన్ 143 ప్రకారం మానవ అక్రమ రవాణా నేరమని తెలిపారు. ఏ కారణాలను అడ్డుపెట్టుకుని వెట్టి చాకిరీ చేయించుకోవడం కూడా శిక్షార్హమైన నేరమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనివాస్ ఆనంద స్వామిపై చర్యలు తీసుకోవాలి

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత అధ్యక్షులు పి.అంజయ్య

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : తిరుమల-తిరుపతికి స్వామిజీలను వెంటబెట్టుకొని దేవుడి పేరుతో భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా వ్యవహరిస్తున్న శ్రీనివాస ఆనంద స్వామిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత అధ్యక్షులు పి.అంజయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుండి తెలుగు రాని పీఠాధిపతులు, స్వామీజీలను వెంటబెట్టుకుని వారికి టీటీడీ పవిత్రతను దెబ్బతీసే విధంగా తప్పుడు సమాచారాన్నిస్తూ, తిరుమల నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ధర్నాలు చేయడం, ప్రెస్ మీట్ పెట్టి పుణ్యక్షేత్రం అపవిత్రమైపోతున్నదని ప్రచారం చేయడం ఆయనకు తగదన్నారు. ఆయనపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తిరుమలలో ధర్నాలు చేయడం క్షమించరాని విషయమని తెలిపారు. ఆయన ప్రవర్తన టీటీడీ పాలకమండలి, ఉన్నతాధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లుగా స్పష్టమవుతుందన్నారు. టీటీడీ అధికారులు ఆయనను అరెస్ట్ చేసి కట్టడి చేయాలని కోరారు.

విద్యార్థులకు శీతలపానీయం పంపిణీ

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి రూరల్: వేసవిలో విద్యార్థుల ఉపశమ నానికి డాక్టర్ యల్లం పాటి కోటేశ్వర బాబు ఆధ్వర్యంలో శీతల పానీయాలు పంపిణీ చేశారు. లోబావి గిరిజన కాలనీ, ముండ్లపూడి గిరిజన కాలనీ, అక్కుర్తి ఎస్టీ కాలనీ, మంగళపూరి, వేలవేడు, పోలీ గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు యాపిల్, ఆరంజ్, ఓఆర్ఎస్ పానియాల ప్యాకెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటేశ్వర బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోని రెండు వేల మంది విద్యార్థులకు శీతల పానీయలు అందించాలనే లక్ష్యంతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అందులో భాగంగా నేడు 216 మంది విద్యార్థులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తప్పుడు సమాచారం ఇచ్చారని చీటింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, నెహ్రూ నగర చెందిన మొగిరాల నాగేశ్వర రావు అనే వ్యక్తి తహశీల్దార్ కి తప్పుడు సమాచారం ఇచ్చి కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రానికి సచివాలయంలో దరఖాస్తు చేశారు. కుటుంబ సభ్యులు మొత్తం వివరాలు తెలపకుండా రెవెన్యూ ఇన్స్పెక్టర్ విచారణ సమయంలో, నోటరీ అఫిడవిట్లో తప్పుడు వివరాలు తెలిపినందుకు ఎమ్మార్వో ఫిర్యాదుతో ఒకటో పట్టణ ఎస్సై తిరుపతయ్య కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎమ్మార్వో ఇచ్చిన ఫిర్యాదుతో మంగళ వారం మొగిరాల నాగేశ్వరరావుపై చీటింగ్ కేసు నమోదు చేశామని ఎస్ఐ పేర్కొన్నారు.

ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులో ఇద్దరికి పదేళ్ల జైలు శిక్ష

ప్రజాశక్తి - రామచంద్రాపురం : వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నదని కట్టుకున్న భార్య యద్దల మమతను ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించిన కేసులో భర్త యద్దల గోపి, అతను ప్రియురాలు ఆళ్లమడుగు భారతిలకు తిరుపతి 3వ అదనపు జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తి గురునాథ్ మంగళవారం తీర్పు వెలువరించారని ఎస్సై రామాంజనేయులు తెలిపారు. ఆయన తెలిపి వివరాల మేరకు మండలంలోని కొత్త వేప కుప్పం పంచాయతీ, పాత వేప కుప్పం గ్రామానికి చెందిన యద్దల గోపి, మమతలకు వివాహమై కుమారుడు, కుమార్తెలతో సంసారం సవ్యంగా సాగింది. కొంతకాలం తర్వాత యద్దల గోపి అదే గ్రామానికి చెందిన ఆళ్ల మడుగు భారతితో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. అక్రమ సంబంధం వదులుకోవాలని గోపితో, మమత తరచు గొడవపడేది. తమ అక్రమ సంబంధానికి అడ్డుస్తున్నదని గోపి, భారతిలు ఆమె అడ్డును తొలగించుకునేందుకు మమతను ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించడంతో ఆమె 2018 ఫిబ్రవరి 19న ఆత్మహత్య చేసుకుంది. మమత తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్‌సి పురం పోలీసులు గోపి, భారతిలపై కేసు నమోదు చేశారు. కేసు రుజువు కావడంతో వారికి జడ్జి శిక్ష ఖరారు చేశారు.

టిడిపి నుండి వైసీపీలోకి చేరికలు



ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు మండల తెలుగుదేశం పార్టీ యూత్ ప్రెసిడెంట్ వినోద్ రెడ్డి, సరస్వతి కండ్రిగ గ్రామానికి చెందిన తెలుగు దేశం యువత వైసీపీలో చేరారు. శ్రీకాళహస్తి వైయస్సార్సీపీ కార్యాల యంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో వినోద్ రెడ్డి, ఢిల్లీ బాబు, దినేష్, ఉపేంద్ర కుమార్, కుబేరుడు, వెంకటేష్, ప్రశాంత్, భాస్కర్ తదితరులను మాజీ ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించార. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, ఏర్పేడు ఇంచర్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, మండల ప్రెసిడెంట్ కునాటి రమణయ్య యాదవ్, బత్తి శెట్టి, శివయ్య, రామ్మూర్తి, అయోధ్య, కేశవ, రాజశేఖర్, రామాచారి, రవి యాదవ్, గాలి రవి, చల్లా సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి వార్తకు స్పందన.. రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి- వెంకటగిరి టౌన్: ప్రజాశక్తి దినపత్రికలో ఆది వారం రోజు 'అధ్వానం గా ఉన్న వెంకటగిరి - గూడూరు రోడ్డు' మరమ్మతులు చేయండి అని వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. వెంటనే రోడ్డు పనుల మరమ్మతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు, వాహన దారులు ప్రజాశక్తికి ధన్యవాదాలు తెలిపారు. మరమ్మతులు నిలుపుదల చేయకుండా, త్వరితగతిన రోడ్డు పనులు పూర్తిచేయాలని వాహనదారులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కుంచెతో చిత్రాలకు జీవం పోసేదే చిత్రలేఖనం

ప్రజాశక్తి - రామచంద్రపురం(చంద్రగిరి) కుంచెతో చిత్రాలకు జీవం పోసేదే చిత్రం లేఖనమని ఎంబియు ఛాన్సలర్ డాక్టర్ మంచు మోహన్ బాబు అన్నారు. చంద్రగిరి మండలం ఏ.రంగంపేట సమీపంలోని మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో విష్ణు మంచు ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 11వ జాతీయ చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. మోహన్ బాబు, విష్ణులు జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ముంబై, చెన్నై, బరోడా, డిల్లీ, కలకత్తా తదితర ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులకు వారు స్వాగతం పలికారు.మోహన్ బాబును కుర్చీలో కూర్చుని బెట్టి యధావిధిగా చిత్రించిన చిత్రాన్ని చూసి అందరూ అద్భుతమని కొనియాడారు. ఈ సందర్భంగా మోహన్ బాబు మాట్లాడుతూ మంచు విష్ణు అధ్యక్షులుగా విష్ణు మంచు ఆర్ట్ ఫౌండేషన్‌ను 2014లో స్థాపించారని చెప్పారు. విష్ణు మాట్లాడుతూ చిత్రలేఖన గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియపరచడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విద్యానికేతన్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, ప్రో హెూస్ట్ డాక్టర్ నాగరాజ రామారావు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కరుణాకరన్, రిజిస్ట్రార్ డాక్టర్ కె సారధి, డిఎఫ్ఎ రవి శేఖర్, డీన్లు, అధ్యాపకులు వివిధ ప్రదేశాల నుంచి వచ్చిన ప్రముఖ చిత్రలేఖనకారులు, యూనివర్సిటీ బోధన బోధ నేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

గుర్తుతెలియని వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన ఘటన మంగళవారం రుయా ప్రాంగణంలో చోటు చేసుకుంది. తిరుపతి రుయా ఆసుపత్రి ప్రాంగణం, జల ప్రసాదం సమీపంలో ఓ వృద్ధురాలు మృతి చెంది ఉండడాన్ని రోగులను గమనించి రుయా అధికారులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతురాలని పరిశీలించి, మృతురాలి వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని రుయా మార్చురీకి తరలించారు. ఎవరైనా వృద్ధురాలుని గుర్తిస్తే వెస్ట్ పోలీసులను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

కార్ల దొంగ అరెస్ట్.. మూడు కార్లు స్వాధీనం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: కార్లను అద్దెకి తీసుకుంటూ వాటితో ఉడయిస్తున్న మోసగాడిని అదుపులో తీసుకొని, అతని వద్ద నుంచి 30 లక్షల విలువ గల మూడు కారులను స్వాధీనం చేసుకున్నట్లు అలిపిరి సీఐ రామకిషోర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం, చిన్నమిరంకు చెందిన గుద్దటి మహేష్ నూతన కుమార్ తిరుపతిలో అద్దెకు తీసుకున్న కారు ఐదు రోజులపాటు తిప్పి, కర్నూల్, తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో జిపిఆర్ఎస్ వైర్లు తొలగించి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. కారు చోరీ చేశాడని ఫిర్యాదు రావడంతో పోలీసులు టెక్నాలజీతో అతనిపై నిఘా ఉంచారు. మంగళవారం తిరుపతి జూ పార్క్ సమీపంలో నిందితుడుని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతని దగ్గర ఉన్న మరో రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ రెండు కార్లు జైపూర్‌కు చెందిన మహేంద్ర థార్, ఢిల్లీకి చెందిన బ్రేజ్జా, తిరుపతికి చెందిన బ్రేజ్జా లకు చెందినవని తెలిసింది. నిందితుడిపై కోల్ కత్తా, ఢిల్లీ ,హైదరాబాద్, జైపూర్, భువనేశ్వర్, బెంగళూరు, చెన్నై, భీమవరం, ముంబై, నగరాలలో 24 కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటికే సార్లు పోలీసులకు పట్టుబడి జైలు పాలయ్యాడని తెలిపారు. నిందితుడిని రిమాండ్కు తరలిస్తున్నట్లు వెల్లడించారు.

చేనేతలకు ఉచిత విద్యుత్.. సర్వత్రా సంబరాలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : చేనేతలకు ఉచిత విద్యుత్‌కు ప్రభుత్వం ఆమోదం తెలుపడంతో మంగళవారం పుత్తూరు, కార్వేటినగరం సర్కిల్‌లో చేనేత కార్మికులు సబంరాలు చేసుకున్నారు. సీఎం చంద్రబాబుకు, ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎలుమలై, అమ్ములు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డిఎస్ గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్ ధనపాల్, పవర్ లూమ్స్ కార్మికులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION): PUTTUR
I.A.No.144 / 2025, I.A.No. 8/2025
O.S.No.1/2025

Between:
G. Annapurana ...Plaintiff
And:
G.Lakshmi & others ...Defendants

I.A.NOTICES TO THE RESPONDENTS/DEFENDANTS No.1 TO 4 BY WAY OF PUBLICATION

To
1. G.Lakshmi W/o Late G.R. Munichandraiah,
2. P. Indravathi W/o P. Sathish,
3. G.Hemakumar S/o Late G.R. Munichandraiah, Residing at D.No.6-10-386/A8, Ward No.6, Singalagunta, Tirupathi, 4. G. Kesavulu S/o Late G.R. Munichandraiah, The Respondents No.1, 2 and 4 are residing at D.No. 13-6-600/44/158/10, Ground Floor, Ward No. 13, P.K. Layout, Tirupathi,

Please take notice that, the above suit filed by the plaintiffs against you No.1 to 4 and another for partition of the plaint schedule properties, and filed a petition in I.A.No.8/2025 for ad-interim Injunction restraining You No.1 to 4 for not to raise any construction in the petition schedule mentioned property, the petitioners filed a petition in I.A.NO.144/2025 in I.A.NO.8/2025 for Police aid to implementing the orders in I.A.No.8/2025 and the same is posted to 25-03-2025 for your notice. If you have got any objections You No.1 to 4 may appear before the above said Court at 10.30 A.M. on 25-03-2025, either in person (or) through an Advocate and file your objections, if you fail to do so, the matter will be decided exparte against you.
This is the order of this Hon'ble court.

SRI GALI RAMESH, B.Com., B.L.,
Advocate, Puttur.

IN THE COURT OF ADDITIONAL SUBORDINATE JUDGE AT PONNERI
M.C.O.P NO: 18 OF 2024

Bommi Raja ...Petitioner
-VS-
1. Mohd Rahmath,
2. ACKO General Insurance Ltd., ...Respondents

To
R1.
Mohd Rahmath S/o. Mohd Ghouse,
No. 18-7-198/A/124/1,
Bholesha Nagar,
Talab Katta, Hyderabad - 500023.
....For 1st Respondent

PAPER PUBLICATION

Please take notice that the above M.C.O.P No. 18 / 2024 has been posted for your appearance on 03.04.2025 before the Additional Sub Court at Ponneri. Hence you are requested to appear before the Hon'ble court on 03.04.2025. at about 10.30 A.M. failing which you will be set exparte and the case will be decided on merits.
Hg: 03.04.2025

G. LOGU, M.A, B.L.,
Counsel for Petitioner

IN THE COURT OF PRINCIPAL SUBORDINATE JUDGE AT PONNERI
M.C.O.P NO: 295 OF 2016

Devendran ...Petitioner
-VS-
1. Anjaneyulu Annacherla
2. The National Insurance Co.Ltd., ...Respondents

To:-
R1) Anjaneyulu Annacherla,
8-1-17-39, PNO 38/A,
Karanthi Nagar Colony Karmanghat RR Dist.
....For 1st Respondent

PAPER PUBLICATION

Please take notice that the above M.C.O.P. NO: 295 OF 2016 have been posted for your appearance on 02.04.2025 at 10.30 A.M. before the Hon'ble Principal Sub Ordinate Judge at Ponneri. Hence, you (or) your Pleader to appear before the Hon'ble Principal Sub Ordinate Judge on 02.04.2025 at Ponneri on that day. Failing which you will be set Ex-Parte and the case will be decided on merits.
Hg: 02.04.2025

JSVS SARVESWARA RAO, M.A, B.L.,
Counsel for Petitioner

IN THE COURT OF PRINCIPAL SUBORDINATE JUDGE AT PONNERI
M.C.O.P NO: 563 OF 2017

Narasimhulu ...Petitioner
-VS-
1. Ayyanna nadigeri
2. HDFC ERGO General Insurance Co.,Ltd.,
3. Venkata Ramudu Ediga
4. National Insurance Co.,Ltd., ...Respondents

To:-
R1) Ayyanna Nadigeri
No.6-187-26, Madigiri Street, Kosigi Post and Mandal, Kosaigil, Kurnool-517001.
...For 1st Respondent

PAPER PUBLICATION

Please take notice that the above M.C.O.P. NO: 563 OF 2017 have been posted for your appearance on 02.04.2025 at 10.30 A.M. before the Hon'ble Principal Subordinate Judge at Ponneri. Hence, you (or) your Pleader to appear before the Hon'ble Principal Subordinate Judge at Ponneri on 02.04.2025 that day failing which you will be set Ex-Parte and the case will be decided on merits.
Hg: 02.04.2025

K. HARIBABU
G. LOGU
Counsel for Petitioner

IN THE COURT OF PRINCIPAL SUBORDINATE JUDGE AT PONNERI
M.C.O.P. NO. 459 OF 2023

Minor Matheysh ...Petitioner
-Vs-
1. Paapana Boina Srinivasalu
2. The United India Insurance Co.,Ltd., ...Respondents

To,
R1) Paapana Boina Srinivasulu,
S/o Papana Boina Siddaiah,
B.V Nagar, Nellore, Nellore Rural, SPS Nellore, Andhra Pradesh-524004
...1st Respondent.

PAPER PUBLICATION

Please take notice that the above M.C.O.P No. 459 of 2023 has been posted for your appearance on 26.03.2025 before the Principal Subordinate Judge at Ponneri. Hence you are requested to appear before the Hon'ble court on 26.03.2025 at about 10.00 A.M. failing which you will be set exparte and the case will be decided on merits.
Hg: 26.03.2025

MSLR ASSOCIATION
G. LOGU,
S. SUTHISH,
Counsel for Petitioner

IN THE COURT OF THE III[rd] ADDITIONAL JUNIOR CIVIL JUDGE: TIRUPATI
O.S.No. 640 / 2024.

Canara Bank, (Syndicate bank) Padmavathi puram Branch, rep by its Branch Manager ...Plaintiff.
Vs.
1). Shaik Rasool Baba
2).Y. Kasi Babu ...Defendants

Suit summons to Defendants NO.1 and 2

D1). Shiak Rasool Baba, S/o S.Babulu, D.No. 5-4-251, Vijayalakshmi Street, Tirupati. Tirupathi District.
D2).Y.Kasi Babu, S/o Y.Nokanna, D.No.4-4-1013, Nehru Nagar, Tirupathi. Tirupati District.

The Plaintiff filed the suit for recovery of amount Rs,1,68,053-00 against you No.1 and 2 (the defendants). The above case is posted to **04-04-2025** at 10-30 A.M. in the above court for your appearance and raise objections if any either in person or through your advocate otherwise the matter will be decided on the records available in the case.

Hearing Date:04-04-2025
G.MADHUSUDHANA REDDY
Advocate for Plaintiff, Tirupati
Cell: 09440934263.

IN THE COURT OF THE III[rd] ADDITIONAL JUNIOR CIVIL JUDGE: TIRUPATI
O.S.No. 580 / 2024.

Bank of Baroda, Main Branch, Tirupati, rep by its Chief Manager ...Plaintiff
Vs.
1).M/s Hotel Chandana, rep by its propritor Madaka Rama Mohan
2). Madaka Rama Mohan ...Defendants

Suit summons to Defendants NO.1 and 2

D1) M/s Hotel Chandana, rep by its propritor Madaka Rama Mohan,S/o M.Venkatanarayana, Business at D.No.19-12-359, Bairagipatteda, Tirupati.and residing at D. No.32, Kola Street Tirupati.
D2) Madaka Rama Mohan, S/o M.Venkatanarayana, Business at D.No.19-12-359, Bairagipatteda, Tirupati, and residing at D.no.32, Kola Street, Tirupati.

The Plaintiff filed the suit for recovery of amount Rs,1,99,974-00 against you No.1 and 2 (the defendants). The above case is posted to **02-04-2025** at 10-30 A.M. in the above court for your appearance and raise objections if any either in person or through your advocate otherwise the matter will be decided on the records available in the case.

Hearing Date:02-04-2025
G.MADHUSUDHANA REDDY
Advocate for Plaintiff, Tirupati
Cell: 09440934263.

IN THE COURT OF THE III[rd] ADDITIONAL JUNIOR CIVIL JUDGE: TIRUPATI
O.S.No. 440 / 2024.

Canara Bank (Priviously Syndicate Bank) M.R. Palle Branch-11, Tirupathi, rep by its Branch Manager ...Plaintiff
Vs.
M.Muneendra Babu
I. Mohan ...Defendants

Suit summons to Defendant No.1
To, Medi Muneendra Babu S/o M.Subramanyam, D.No.5-173,N.T.R. Colony, Peruru, Tirupati Rural Mandal, Tirupati District.

The Plaintiff filed the suit for recovery of amount Rs 14,38,096-00 against You (defendant No.1 and 2) The above case is posted to **23-04-2025** at 10-30 A.M. in the above court for your appearance and raise objections if any either in person or through advocate otherwise the matter will be decided on the records available in the case.

Hearing Date:23-04-2025
G.MADHUSUDHANA REDDY
Advocate for Plaintiff, Tirupati
Cell: 09440934263.

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE OF TIRUPATI
O.S.NO : 893 of 2024
and in I.A.No.392 of 2024
I A No.407 of 2024

M.Venugopal Reddy ... Petitioner/Plaintiff
Vs.
P.Ramachandra Reddy ...Respondents/Defendant

To B.Muni Sekhar S/o. B.Ravi, D.No.22-1-35, Thimminaidupalem, Tirupati Urban Mandal, Tirupati District.

NOTICE TO DEFANDENT NO.3

Please take notice that the above Suit and in I.A's. Posted to 11.04.2025 for your appearance either in person or thorugh your advocate. Failing which the above E.P. Will be decided exparte. (By the order of the Court)

MATTA PURUSHOTHAM REDDY
Advocate for Plaintiff

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE (JUNIOR DIVISION) : PUTTUR
O.S.NO.212/2021

Chandra Chandra Mouli ...Plaintiff
Vs.
1. Chandra Jayarama Naidu
2. Chandra Ramesh ...Defendants

SUIT SUMMONS TO THE 2ND DEFENDANT

To
Chandra Ramesh, S/o Chandra Jayarama Naidu, Kammapalle Village, Rama chandrapuram Mandal, Tirupati Dist.
Sir,
Please take the suit summons that the Plaintiff has filed the above suit against you for partition of the plaint schedule mentioned property into 3 equal shares. The above suit is posted to 26-03-2025 for your appearance. So please be present on 26-03-2025 before the Hon'ble Additional Civil Judge (Junior Division), Puttur at 10-30 A.M. either in person or through an Advocate and raised any objections if any failing which the above said Hon'ble Court will set you exparte.

SRI K.SIVAKUMAR, B.A.L, B.L.,
ADVOCATE, PUTTUR

గ్రామపంచాయతీ కార్యాలయం, రేణిగుంట

బహిరంగ ప్రకటన

రేణిగుంట గ్రామపంచాయతీ కార్యాలయం బహిరంగ వేలం ప్రకటన ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా రేణిగుంట గ్రామ పంచాయతీకి సంబంధించి 2025-2026 సంవత్సరమునకు వారపు సంత దినసరి కూరగాయల మార్కెట్ మరియు షాపింగ్ రూములు తేదీ 28-2-2025 వేలం వాయిదా వేయబడినందున తిరిగి 22-3-2025 శనివారం ఉదయం రేణిగుంట గ్రామపంచాయతీ ఆవరణలో బహిరంగ వేళము నిర్వహించబడును కావున సదరు వేలంలో పాల్గొనదలచిన వారు కార్యాలయం డిపాజిట్ మరియు సాల్వెన్సీ ఇతర వివరములు గ్రామ పంచాయతీ కార్యాలయం పని వేళల యందు అడిగి తెలుసుకోవాలని టెండర్ షెడ్యూలు వివరములు ఇదివరలో ప్రకటించ బడినది.

శ్రీ.పి.యన్.మనీ, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ రేణిగుంట
శ్రీ.ఆర్.నగేష్, సర్పంచ్, గ్రామపంచాయతీ, రేణిగుంట

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం హర్షణీయం

ప్రజాశక్తి - రామచంద్రపురం (చంద్రగిరి) కేంద్ర క్యాబినెట్ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపటం హర్షణీయమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదిక కను రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ మంత్రివర్గం ఆమోదించిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల ప్రకారం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ఏంఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి బోయనపల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో చంద్రగిరి కేంద్రంగా క్లాక్ టవర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు స్సీ వర్గీకరణకు ఏక సభ్య కమిషన్ నియమించారన్నారు. కమిషన్ అందించిన నివేదిక ప్రకారం సోమవారం ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర యానిట్గా అమలు చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడం సంతోషకరంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ లాయర్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ సంగీతం రామూర్తి మాదిగ, మాదిగ ఉద్యోగ సీనియర్ నాయకులు రిటైర్డ్ టీచర్ సంగీతం గోవిందయ్య మాదిగ, కాగితాల వరముని మాదిగ, ఇరపాలపాటి బాలాజీ మాదిగ, విసిరిపాటి శంకర్ మాదిగ బోడేద్దుల సుబ్రమయ్య మాదిగ ,గ్రామం కమిటీ అధ్యక్షులు కుప్పటూరి మందేరవ మాదిగ, రాయలాపురం సర్పంచ్ పైడిపాటి వెంకటయ్య మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

హలో మాల.. చలో తిరుపతిని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి -కోట : 23వ తేది ఆదివారం, తిరుపతి నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేయనున్న 'హలో మాల చలో తిరుపతి' అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెంట్రపాటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం కోట మండలంలోని ముత్తూట్ ఫైనాన్స్ ఎదురుగా హలో మాల చలో తిరుపతి అనే కార్యక్రమంపై సమీక్షా సమావేశాన్ని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు మీజూరు మాధవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మాల గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేటివ్ చైర్మన్ వెంట్రపాటి శ్రీనివాసరావు, మాల జేఏసీ చైర్మన్ తళ్ళపాక రాము, మాల జేఏసీ సెక్రెటరీ ఎస్.జయ చంద్ర, మాల జేఏసీ మెంబెర్ సి.బాలకృష్ణ, మాల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు మీజూరు.మాధవ్, ఉమ్మడి నెల్లూరు జిల్లా కోట లీగల్ అడ్వైజర్ దాసరి అశోక్ కాంబ్లే, ప్రధాన కార్యదర్శి పాల మల్లికార్జున్, ఉపాధ్యక్షులు మీజూరు శ్రీనివాసులు, మీడియా ఆర్గనైజేషన్ సెక్రటరీ పనబాక హేమంత్ గని, ట్రెజరర్ పింద .కేశవులు, సంయుక్త కార్యదర్శులు భూపతి సాయి, కుదురు కోటేశ్వరరావు, రాజా ముని, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృత వర్సిటీలో బాలకేంద్ర వార్షికోత్సవం

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని సంస్కృత సంవర్ధన కేంద్రం ద్వారా బాలలకు బాల్యం నుండే సంస్కృత భాషను సరళంగా, స్పష్టంగా నేర్పించే బాలకేంద్రం వార్షికోత్సవం విశ్వవిద్యాలయంలోని ప్రముఖ చెలికాని అన్నారావు సభా భవనంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ సంస్కృత భారతీ ముఖ్యకార్యదర్శి సత్యనారాయణ భట్, విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి, సంస్కృత సంవర్ధన వికాస కేంద్రం డైరెక్టర్ డా.ఎస్.ఎల్ సీతారామశర్మ, వివిధ పాఠశాలల అధ్యాపకులు, తల్లిదండ్రులు, చిన్నారిబాలలు పాల్గొన్నారు.

డాక్టర్ రవిరాజుకు సన్మానం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టనున్న డాక్టర్ రవి రాజును, తిరుపతి శ్రీ వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివారెడ్డి, ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, కోఆర్డినేటర్ గంటా చంద్రమోహన్, సభ్యులు రామచంద్ర రాజు, 302 డిస్టిక్ కార్యదర్శి ముని కృష్ణయ్య, తణుకు వాకర్స్ అధ్యక్షులు రామచంద్రరాజు, పాస్ట్ వైస్ ప్రెసిడెంట్లు సుధాకర్ రెడ్డి, కోనేటి రవిరాజులు మంగళవారం జరిగిన సమావేశంలో ఘనంగా సన్మానించారు.

డాక్టర్ రవి రాజును సన్మానిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

ఎస్వీయూ విద్యార్థులు కడప జిల్లా పర్యటన

ప్రజాశక్తి - క్యాంపస్ : ఎస్వీయూలోని టూరిజం, సీప్ స్టడీస్ విద్యార్థులు కడప జిల్లాలోని ఒంటిమిట్ట, గండికోట, సందలూరు పర్యాటక ప్రదేశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్వియు అధ్యాపకులు ఆచార్య ప్రయాగ, ఆచార్య పద్మజ, డాక్టర్ తిమ్మప్ప, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వీసీకి అభినందనలు తెలిపిన ఏబిఎస్ఆర్ఎం నేతలు

ప్రజాశక్తి - క్యాంపస్: ఇటీవల రాష్ట్రంలో ఉప కులపతుల నియామకంలో భాగంగా కడపలోని శ్రీ యోగి వేమన విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా ఆచార్య పి.ప్రకాష్ బాబుకు పాండిచ్చేరిలోని సెంట్రల్ యూనివర్సిటీ ఉపకులపతిగా అవకాశం రావడంతో ఆయన కడప విసి పోస్టుకు రాజీనామా చేసి పాండిచ్చేరిలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏబిఆర్ఎస్ఎం సభ్యులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ అధ్యాపకుడు డాక్టర్ వి.శ్రీచరణ్, తదితరులు పాల్గొన్నారు.

అతి వేగం.. ప్రమాదాలకు మూలం

ప్రజాశక్తి -దొరవారిసత్రం : ద్విచక్ర వాహనదారులు అతి వేగంగా వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా, పరిమిత వేగంలో వెళ్లి ప్రమాదాల భారి నుండి కాపాడుకోవాలని దొరవారి సత్రం సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ యువతకు సూచించారు. మంగళవారం రాత్రి ఏకొల్లు గ్రామంలో పోలీసు చట్టాలు, ప్రజలు పాటించాల్సిన అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రేపు ప్రత్యేక విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు డివిజన్ పరిధి, విద్యానగర్ చెందోడు కరెంట్ ఆఫీసు వద్ద ఈనెల రేపు ప్రత్యేక విద్యుత్ అదాలత్ జరుగుతుందని గూడూరు డివిజనల్ ఈఈ నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి సమస్యలు ఏమైనా ఉంటే ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

వడ దెబ్బ అవగాహన పోస్టర్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ప్రజలందరూ వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఛాంబర్లో వడ దెబ్బ అవగాహన గురించిన బ్యానర్స్, పోస్టర్స్‌ను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఎండ వేళ ఇంటి పట్టునే ఉండాలని, బయటికి వెళ్ళాల్సి వస్తే గొడుగు, టోపి, తలపాగా వంటివి ధరించాలని సూచించారు. ద్రవ పదార్థాలు, పళ్లరసాలు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి అధికంగా తీసుకోవాలని తెలిపారు. నీరసం, కళ్ళు తిరగడం, తల నొప్పి, వాంతులు వంటి వడ దెబ్బ లక్షణాలు ఉంటే, వారిని చల్లటి ప్రదేశంలో ఉంచి, వీలైనంత త్వరగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని తెలిపారు. చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, దీర్ఘ రోగాలతో బాధపడేవారు వడ దెబ్బకు గురికాకుండా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ శాంత కుమారి, డిప్యూటీ డిఎమ్ హెచ్ఓ డాక్టర్ మురళీ కృష్ణ, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూప్ కుమార్, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ మధు బాబు, ఎపిడెమి లాజిస్ట్ డాక్టర్ లావణ్య, డిప్యూటీ డెమో కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

భూసేకరణ, నిర్మాణ పనులు పూర్తవ్వాలి : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జాతీయ రహదారి భూసేకరణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి వర్చువల్ విధానంలో నేషనల్ హైవే పిడి లు, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓ లు రామ్మోహన్, కిరణ్మయి, భాను ప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారులు నిర్మాణాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన ఎటువంటి అలసత్వం లేకుండా వెంటనే పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. రైల్వే ప్రాజెక్టులు నడికుడి శ్రీకాళహస్తి ప్రాజెక్ట్ కు సంబంధించిన భూ సేకరణ పనులు పూర్తయ్యేలా ఆర్డీఓ లు, తాశీల్దార్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు.తిరుపతి రేణిగుంట బైపాస్ సంబంధించిన పెండింగ్ భూ సమస్యలను పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ లను ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి, నెల్లూరు, చెన్నై నేషనల్ హైవే పి డీలు తిరుపతి వెంకటేష్, ఎం కె చౌదరి, రవీంద్రరావు పాల్గొన్నారు.

నాటు సారా రహిత జిల్లాగా కృషి చేద్దాం : కలెక్టర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) తిరుపతి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా మార్పు చేయడానికి జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ఎక్సైజ్ శాఖను సమన్వయం చేసుకొని రాబోయే మూడు నెలల్లో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించి మంగళవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా ఎస్పీ, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి, డిఆర్ డిపి విభాగ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా పోలీసు శాఖ నుండి పూర్తిస్థాయి మద్దతు నవోదయం 2.0కు ఉంటుందని రాబోయే రెండు మూడు నెలల్లో సారా రహిత జిల్లాగా చేసేందుకు తగిన సహకారం అందిస్తామన్నారు. జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసాచారి, తిరుపతి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంటు నాగమల్లే శ్వర రెడ్డి మాట్లాడుతూ నవోదయం 2.0లో ఐదు దశల్లో పూర్తిస్థాయిలో అమలు పరుస్తూ మార్పు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. నాటుసారా నేరస్తులపై పిడి యాక్ట్ నమోదుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

మంగళంలో అక్రమంగా గోవుల తరలింపుపై రగడ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) మంగళం ప్రాంతంలో చాలా సంవత్సరాలుగా వీధులపై తిరిగే ఆవులను అక్రమంగా వధశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని, మంగళవారం మధ్యాహ్నం సమయంలో తిరుమల నగర్ గ్రామపంచాయతీకి చెందిన నాయుడు అనే వ్యక్తి ఓ కోడెదూడను చెట్టుకు కట్టి అక్రమంగా తరలించడానికి ప్రయత్నిస్తుండగా స్థానిక టిడిపి కమిటీ కార్యదర్శి తలారి చంద్ర మరికొందరు ఫోటోలు, వీడియోలు తీయడంతో రగడ రాజుకుంది. కోడెదూడను తరలింపుకు పూనుకున్న నాయుడు ఫోటోలు తీస్తున్న చంద్ర సెల్ ఫోను లాక్కొని నేలకేసి కొట్టడంతో వివాదం మరింత పెద్దదయ్యింది. అక్రమంగా గోవులను తరలించడమే కాకుండా ఇలాంటి దురుసు ప్రవర్తన చేస్తున్నాడని నాయుడును ప్రశ్నించడంతో ఆయన రాళ్లతో దాడి చేశాడని, ఈ దాడిలో తన ఎడమచేతి చూపుడు వేలుకు గాయమైందన్నారు. అనంతరం ఈ ఘటనపై ఇరువురు వేరువేరుగా తిరుచానూరు పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నారు. దీనిపై తిరుచానూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ఉచిత బిఎండి శిబిరం : డాక్టర్ సుకుమార్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ :రెడ్డి రెడ్డి కాలనీలోని సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత బిఎండి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని సాయిసుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బద్దెల సుకుమార్ మంగళవారం తెలియజేశారు. ఇంటాస్ ఫార్మా కంపెనీ (ముంబై) వారి ఆధ్వర్యంలో ఉచిత ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్వీయూలో ఘనంగా సోషల్ వర్క్ డే

ప్రజాశక్తి - క్యాంపస్ : యస్వీయులోని పాపులేషన్ స్టడీస్ అండ్ సోషల్ వర్క్ డిపార్టుమెంట్, సెట్విన్ సంయుక్త ఆధ్వర్యంలో వరల్డ్ సోషల్ వర్క్ డే కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వియు ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య కే.సుధారాణి, విభాగాధిపతి ఆచార్య డి. సాయి సుజాత, సెట్విన్ సీఈవో మోహన్ కుమార్, ఆచార్య టి చంద్రశేఖరయ్య, అధ్యాపకులు రీనా, సునీల్ కుమార్, డి కోదండ రెడ్డి, పార్థసారథి, శివప్ప, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నవతరానికి అన్నమయ్య కీర్తనలు చేరాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : నవతరానికి అనువుగా ఉండేలా, జన బాహుళ్యంలోకి మరింతగా తాళ్ళపాక అన్నమాచార్యులు కీర్తల ను తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలని ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మను ఈవో ఆదేశించారు. ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు బెంగళూరు, చెన్నైకి చెందిన గాయకులు, సంగీత దర్శకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీవీఎస్వో డాక్టర్ టి. రవి, పలువురు గాయకులు, సంగీత దర్శకులు, అధికారులు పాల్గొన్నారు.

వేద పరిరక్షణలో వేదవిద్యార్థుల పాత్ర కీలకం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర వేద విశ్వ విద్యాలయం తిరుపతి మహర్షి సందీపని వేద విద్యా ప్రతిష్ఠాన్ ఉజ్జయిని సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న మూడు రోజుల దక్షిణ భారత క్షేత్రీయ వేద సమ్మేళనంలో భాగంగా రెండోవరోజు ఉదయం కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన వేద పండితులతో వేద పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వీసీ ఆచార్య రాణీ సదాశివమూర్తి, ఉజ్జయిని సంస్థానం సచివులు ఆచార్య విరూపాక్ష జడ్డీపాల్, కుల సచివులు ఆచార్య పి.భాస్కరుడు, సంచాలకులు తారకరామకుమారశర్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇబ్బందికరంగా ఉన్న ఆటో హారన్లు తొలగింపు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : జిల్లా ఎస్పి వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాలు మేరకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణ చారి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో తిరుపతి నగరంలో ఆటోలకు ఉన్న నిషేధిత హరన్స్ తొలగించారు. గరుడ సర్కిల్, అన్నమయ్య సర్కిల్, ఒన్ టౌన్ క్లబ్, సెంట్రల్ పార్కు, పూర్ణ కుంభం, రైల్వేస్టేషన్ వంటి ప్రాంతాలలో తనిఖీలు చేసి 62 ఆటోలకు ఉన్న నిషేధ హరన్స్ తొలగించామని అన్నారు.

22న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి - పుత్తూరు, టౌన్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 22వ తేదీ శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడ్అప్ సీడాప్, డిఆర్డిఏ సంయుక్తంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ కోరారు.

గరిమెళ్ళకు ఎస్వీయూ అధ్యాపకులు నివాళి

ప్రజాశక్తి - క్యాంపస్ : అన్నమాచార్య ప్రాజెక్టు ఆస్థాన విద్వంసులు గరిమెల్ల బాలకృష్ణ ప్రసాద్ పదవ దశదిన సందర్భంగా సంతాప సభ కార్యక్రమాన్ని వారి శిష్యురాలైన డాక్టర్ గిరిజా శేషమాంబ మంగళవారం అన్నమయ్య భవన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్ర ఉదయ్ భాస్కర్, డా. గిరిజా శేషమాంబ, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగాధిపతి డాక్టర్ శంకర్ గణేషన్, డా. రమణ, డా. మురళి, చెంగయ్య, శిష్యులు నాగత్రి, విష్ణు, చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం

ప్రజాశక్తి -వెంకటగిరి టౌన్: వెంకటగిరి పురపాలక సంఘ కూరగాయల మార్కెట్, మున్సిపల్ సరిహద్దులోని రోడ్డు మార్జిన్లు, చేపల, మాంసం మార్కెట్, జంతు వధశాల తదితర మార్కెట్లలో రుసుము వసూలు చేసుకొనుటకు 24వ తేదీ బహిరంగ వేలం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి తెలిపారు. 25వ తేదీ 8 చేపల చెరువులు, బందిల దొడ్డి, షాపింగ్ కాంప్లెక్స్‌లో ఖాళీగా ఉన్న షాప్‌లు లీజుకు ఇచ్చేందుకు వేలం నిర్వహిస్తామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

స్విమ్స్ అభివృద్ధికి పాటుపడదాం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ :నూతనంగా ఎన్నికైన స్విమ్స్ ఉద్యోగుల నూతన కార్యవర్గం స్విమ్స్ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పాటు పడదామని స్విమ్స్ డిప్యూటీ రిజిస్ట్రార్ ఎర్రం రెడ్డి తెలిపారు. స్విమ్స్ ఆడిటోరియంలో మంగళవారం స్విమ్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బాధ్యతలు చేపట్టారు. అనంతరం అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా డిప్యూటీ డైరెక్టర్ సురేష్‌ను ఎంపిక చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు శివయ్య, జేసీగా రూపా నాయక్, సురేష్ కుమార్ రెడ్డి, రమాదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మురళీకృష్ణ, కమ్యూనికేషన్ సెక్రటరీగా హరిప్రసాద్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.